ఆదివారం SUNDAY 15.9.2024
కరీంనగర్ KARIMNAGAR

మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ
NAMASTE TELANGANA

వెల (Price) రూ.8.00 | సంపుటి (Volume): 14 | సంచిక (Issue): 81 | పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 14+32 Pages SUNDAY supplement

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

కూలిందెక్కడ?

ఎల్లంపల్లి నుంచి కొండపోచమ్మకు గోదావరి పరుగులు
అయినా లక్ష కోట్లు వృథా అంటూ కాంగ్రెస్ దుష్ప్రచారం
మరోవైపు నీటి పంపిణీకి దీన్ని వాడుతామంటూ ప్రకటన

వాడుకలోనే 80,377.36 కోట్ల నీటిపంపిణీ వ్యవస్థ
విజయవంతంగా కొనసాగుతున్న కాళేశ్వర ఎత్తిపోతలు

మింగిందెవరు?

అబద్ధాన్ని పదేపదే చెప్పి జనాన్ని మాయ చేయవచ్చు. కానీ నిటారుగా కండ్లముందు నిలబడ్డ నిజాన్ని మాత్రం నీరుగార్చలేరు. ప్రపంచంలో అతి పెద్ద ఎత్తిపోతల పథకమైన కాళేశ్వరమే దీనికి సాక్ష్యం.

ఒక బరాజ్‌లోని ఒకేఒక (20వ నంబర్) పిల్లరు కుంగితే, ఒకేఒక (7వ) బ్లాకులో సమస్య తలెత్తితే... మొత్తం కాళేశ్వరమే వృథా అయినట్టు కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ప్రచారం చేసింది. ఇప్పుడు కూడా అదే పాట పాడుతున్నది. అసలు నిజం ఏమిటంటే...

గత మూడు నెలల్లో వానలు విపరీతంగా పడ్డాయి. గోదావరి-ప్రాణహితకు భారీ వరద వచ్చింది. అయినా గోదావరి మీద నిర్మించిన ఏ ఒక్క బరాజ్ కూడా... లక్ష్మి, పార్వతి, సరస్వతి... ఏదీ చెక్కు చెదరలేదు. ఇప్పుడో అప్పుడో బరాజ్‌లు కూలిపోతాయని కాంగ్రెస్ నేతలు నోరు నొప్పిపుట్టేదాకా అరిచారు. కానీ జూలై 22వ తేదీన మేడిగడ్డ వద్ద ప్రవాహం ఏకంగా 10 లక్షల క్యూసెక్కులుగా, అంటే 103.55 మీటర్లుగా నమోదైంది. అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను కూడా ఎగరేశారు. దాదాపు నెల రోజుల పాటు రోజుకు సగటున 5 లక్షల క్యూసెక్కుల స్థాయిలో ప్రవాహం కొనసాగింది. చివరికి ఇప్పుడు, నిన్న శనివారం కూడా అక్కడ 5.98 లక్షల క్యూసెక్కుల ప్రవాహం ఉంది. అయినా బరాజ్ చెక్కు చెదరలేదు. ఇదీ నిజం.

మరిక కూలింది ఎక్కడ?

'కాళేశ్వరం కట్టినం అన్నరు. లక్ష కోట్లు మింగిండ్రు' ఇదీ మొన్నటికి మొన్న అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నమాట. అర్థంకాని విచిత్రం ఏమిటంటే, రేవంత్ అట్లా మాట్లాడితే, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్ మాత్రం కాళేశ్వరం సిస్టంను వాడుకుంటామని ప్రకటించారు. ప్రకటించడమే కాదు. ప్రస్తుతం వాడుతున్నారు కూడా! అసలు కాళేశ్వరానికి అయిన ఖర్చు లక్ష కోట్లు కాదు; 93 వేల కోట్లు.

మరి 93 వేల కోట్లనూ ఎవరో మింగితే ఉత్తమ్ చెప్పిన 'కాళేశ్వరం సిస్టం' ఎక్కన్నుంచి ఎట్లా వచ్చింది?

కాంగ్రెస్ సగంలో వదిలేసిన ఎల్లంపల్లి, మిడ్‌మానేరు రిజర్వాయర్లు, ప్రస్తుతం నిర్మాణం పూర్తయి వినియోగంలో ఉన్న 13 పంపు హౌస్‌లు, అనంతగిరి సాగర్, రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్, బాహుబలి మోటర్లు, సబ్‌స్టేషన్లు, సర్జ్‌పూల్‌లు, పంప్‌హౌస్‌లు, కాల్వలు ఇవన్నీ కేసీఆర్ తేకపోతే ఎవరు తెచ్చినట్టు? గాల్లోంచి ఊడి పడ్డాయా? రేవంత్, ఉత్తమ్ అల్లాపుద్దీన్ అద్భుత దీపాన్ని ఏమైనా రుద్దారా?

60 ఏండ్ల కాంగ్రెస్, టీడీపీ పాలనలో ఈ నిర్మాణాలేవీ లేవు. కాళేశ్వరంతో మొత్తం 147 టీఎంసీల నీటి నిల్వకు కేసీఆర్ ప్లాన్ చేస్తే, అందులో 141 టీఎంసీల నీటి నిల్వకు నిర్మాణాలను ఆయన పూర్తి చేశారు. ఆయన కట్టిన సాగరాలు, జలాశయాల్లోనే ఈ రోజున రేవంత్ ప్రభుత్వం 80.21టీఎంసీల నీటిని నిల్వ చేసి ఉంచింది. ఇదీ నిజం..

మరిక 93 వేల కోట్లు మింగిందెవరు?

వివరాలు 2,3లో

కాళేశ్వరం ప్రాజెక్టు ఓ తెల్లఏనుగు. ఎంత ఖర్చు పెట్టినా దానికి సరిపోవడం లేదు. ఆయకట్టు ప్రాంతం పెరగకపోగా రాష్ట్ర వనరులను అది కరిగిస్తున్నది.
ఇదీ టీపీసీసీ అధ్యక్షుడిగా, ఖమ్మం జనగర్జన సభలో రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్య.

కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరప్రదాయిని కాదు. తెలంగాణకు ఒక కళంకం. కేసీఆర్ లక్షల కోట్లు అవినీతికి పాల్పడ్డారు. ప్రాజెక్టుల పేరుతో దోచుకున్నారు.
ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి, ఫిబ్రవరి 17న అసెంబ్లీలో చేసిన వ్యాఖ్య.

రైతులు, సాగునీటి నిపుణులు వేస్తున్న ప్రశ్న ఏమిటంటే...

కేసీఆర్ లక్షల (!) కోట్లు దోచుకుంటే అంతకుముందు లేని ఈ నిర్మాణాలన్నీ ఎలా అవతరించాయి? వాటిని రేవంత్ ప్రభుత్వం ఎట్లా వాడుతున్నది? ఒకవేళ కాళేశ్వరం తెల్ల ఏనుగైతే, దానిలో భాగమైన నిర్మాణాలను వాడకుండా ఈ వానకాలం, వచ్చే యాసంగిలో రేవంత్ సర్కారు రైతులకు నీళ్లు ఇవ్వగలదా?

సవాల్ సీదా... జవాబ్ దో!

కాళేశ్వరం రిజర్వాయర్లలో ప్రస్తుత నీటినిల్వలు..

రిజర్వాయర్	నీటినిల్వ సామర్థ్యం (టీఎంసీల్లో)	ప్రస్తుత నిల్వ
ఎల్లంపల్లి	20.18	20.18
నంది రిజర్వాయర్	0.50	0.50
మిడ్‌మానేరు	27.5	25.73
అనంతసాగర్	3.5	2.93
రంగనాయకసాగర్	3	2.62
మల్లన్నసాగర్	50	17.85
కొండపోచమ్మసాగర్	15	10.09

మేఘాకే కొడంగల్ లిఫ్ట్!

పొంగులేటి రక్తసంబంధీకులకు మరో ప్యాకేజీ

రాఘవ కన్‌స్ట్రక్షన్.. మేఘా లోపాయికారి ఒప్పందం!

ముందే కూడబలుక్కున్నట్టుగా టెండర్ కొటేషన్లు

టెక్నికల్ బిడ్ అర్హత సాధించిన నాలుగు కంపెనీలు

ప్రైస్‌బిడ్లలో 2 ఏజెన్సీలు.. ప్యాకేజీ పనులు చెరొకటి

వివరాలను చెప్పకుండా అధికారుల గోప్యత

ఆన్‌లైన్‌లోనూ పెట్టని సాగు నీటిపారుదల శాఖ

మేఘా కోసం 'టెక్నికల్' నిబంధనలు తుంగలోకి..!

టెండర్లపై ముందే చెప్పిన 'నమస్తే తెలంగాణ'

హైదరాబాద్, సెప్టెంబర్14 (నమస్తే తెలంగాణ): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులను మేఘా ఇంజినీరింగ్ కంపెనీ దక్కించుకున్నది. ప్రాజెక్టులోని ఒక ప్యాకేజీ పనులను మేఘా కంపెనీకి, మరో ప్యాకేజీ పనులను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రక్తసంబంధీకులకు చెందిన రాఘవ కంపెనీకి ప్రాథమికంగా కట్టబెట్టారు. ఈ పనులను ఈ సంస్థలకే అప్పగించనున్నారనే విషయాన్ని 'నమస్తే తెలంగాణ' ఇటీవల ప్రచురించింది. అదే ఇప్పుడు నిజమైంది. టెండర్‌కు ముందే ఇరు కంపెనీలు కూడబలుక్కున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇందుకు ఆయా కంపెనీలు దాఖలు చేసిన కొటేషన్లే నిదర్శనమని చెప్పున్నారు. మరోవైపు, టెక్నికల్ ఎవాల్యూయేషన్ ప్రక్రియను సజావుగా నిర్వహించలేదనే ఆరోపణలొస్తున్నాయి.

మేఘా, రాఘవ కంపెనీలకు చెరో ప్యాకేజీ

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని నారాయణపేట, కొడంగల్, మక్తల్ నియోజకవర్గాల్లోని రూ.లక్ష ఎకరాలకు సాగునీటితోపాటు నారాయణపేట జిల్లాలో తాగునీటి అవసరాలకు ఎన్‌కేఎల్‌ఐఎస్ చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించింది. మొత్తంగా రెండు ప్యాకేజీలుగా లిఫ్ట్ పనులను చేపట్టాలని ›7వ పేజీలో

బ్లాక్‌లిస్ట్ చేయకుండా పనులా?

'సుంకిశాల' ప్రమాదానికి కారణమైన మేఘాకు కాంట్రాక్టు ఎలా ఇచ్చారు?: కేటీఆర్

- ఆ సంస్థ నుంచి ఏం ఆశించి పనులిస్తున్నవ్?
- మేఘాను నువ్వు ఈస్టిండియా కంపెనీ అనలేదా?
- పాలమూరు ప్రాజెక్టును పూర్తిచేస్తవా? లేదా?
- పేదల కడుపుకొట్టే నువ్వు పాలమూరు బిడ్డవా?
- పేదల ఇండ్లు కూల్చినందుకు క్షమాపణ చెప్పాలి
- ఆవంచలో లక్ష్మారెడ్డిని పరామర్శించిన కేటీఆర్

నాగర్‌కర్నూల్ (నమస్తే తెలంగాణ)/తిమ్మాజిపేట, సెప్టెంబర్ 14: ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బూతులు తిట్టిన కంపెనీలకే నేడు కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ఎందుకు అప్పగించారో చెప్పాలని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు డిమాండ్ చేశారు. దొంగలు, దొంగలు కలిసి ఊళ్లు పంచుకున్నట్టుగా సగం ›7వ పేజీలో

అమరుడి భార్యకు అష్టకష్టాలు

- లైబ్రేరియన్‌గా పదోన్నతి కల్పించని సర్కారు
- కానిస్టేబుల్ కిష్టయ్య భార్యపై కరినవైఖరి
- ఆఫీసుల చుట్టూ తిరిగినా దక్కని న్యాయం
- కేసీఆర్ సర్కారులోనే కుటుంబానికి ఆసరా
- కుటుంబానికి ఇంటి స్థలం కేటాయింపు ›11
- కూతురి చదువుల ఖర్చు భరిస్తున్న బీఆర్‌ఎస్

హైదరాబాద్‌లో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశంను కలిసి వినతిపత్రం ఇస్తున్న అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య భార్య పద్మావతి

రియల్ ఢమాల్

హైడ్రా కూల్చివేతలతో తీవ్ర ప్రభావం: క్రెడాయ్

- ఇల్లు కొనాలంటే కొనుగోలుదారుల్లో భయం
- ప్రభావం వాస్తవమేనన్న హైడ్రా కమిషనర్
- అక్టోబర్‌లో హైడ్రాపై ఆర్డినెన్స్: రంగనాథ్

హైదరాబాద్ సిటీబ్యూరో, సెప్టెంబర్ 14 (నమస్తే తెలంగాణ): దేశంలో వ్యవసాయ రంగం తర్వాత అత్యధికంగా ఉపాధి కల్పించే రంగం రియల్ ఎస్టేట్. అలాంటి రంగం తెలంగాణలో ఆటుపోట్లను ఎదుర్కొంటున్నది. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల ముందు నుంచి మొదలైన రియల్ ఎస్టేట్ మందగమనం ఏడాది కాలంగా కొనసాగుతుండగా, తాజాగా హైడ్రా కూల్చివేతలతో మరింత కుప్పకూలిపోయే ప్రమాదం ఉన్నదని రియల్ ఎస్టేట్ ప్రతినిధుల సంస్థ క్రెడాయ్.. హైడ్రా కమిషనర్‌కు విన్నవించింది. హైడ్రా బృందం వచ్చివెళ్లిన ప్రాజెక్టుల వైపు కొనుగోలుదారులు కన్నెత్తి చూడటం లేదు. దీనికి తోడు చెరువులు, నాలాల్లో రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు ఉన్నాయంటూ కొన్ని యూట్యూబ్ చానళ్లు ఇష్టారాజ్యంగా ప్రచారం చేస్తున్నాయి. దీనివల్ల కొనుగోలుదారులు భయపడుతున్నారు. దీనికి పరిష్కారమార్గాన్ని హైడ్రానే చూపాలంటూ రియల్ ఎస్టేట్ సంస్థల ప్రతినిధులు హైడ్రా కమిషనర్‌ను కలిసి తమ పరిస్థితిని వివరించారు. దీనిపై రంగనాథ్ స్పందిస్తూ.. కూల్చివేతల వల్ల రియల్ ఎస్టేట్‌పై తీవ్రప్రభావం పడిందని, ఇది తాత్కాలికమేనని అన్నారు. కొందరు బిల్డర్లు నాలాలపై స్లాబ్ వేసి చెరువులు పూడ్చి సెట్‌బ్యాక్ చూపుతున్నారనే ఫిర్యాదులొచ్చాయని, విచారణ అనంతరం ఏ అక్రమణలు లేవని తేలితే బిల్డర్లు ›11వ పేజీలో

పెద్దాయనకు పరిహారం పేదల బతుకు ఫలహారం

సొంత పార్టీ నేత విల్లాను కూల్చేసిన కాంగ్రెస్

- ఢిల్లీలో పంచాయితీ పెట్టిన పెద్దాయన
- ముఖ్యనేతకు తలంటిన అధిష్ఠానం ›11
- పరిహారంగా రూ.30 కోట్ల చెల్లింపు!

ముహూర్తం

ఆదివారం, సూర్యోదయం: 6-04, సూర్యాస్తమయం: 6-18. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు భాద్రపద మాసం శుక్ల పక్షం తిథి: ద్వాదశి సాయంత్రం 6-12 వరకు. నక్షత్రం: శ్రవణం సాయంత్రం 6-49 వరకు. వర్జ్యం: రాత్రి 10-27 నుంచి రాత్రి 11-54 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-45 నుంచి సాయంత్రం 6-17 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-39 నుంచి సాయంత్రం 5-28 వరకు. అమృతకాలం: ఉదయం 9-09 నుంచి ఉదయం 10-38 వరకు.

రోజుకు రూ.3తో రిస్క్ కవరేజీ

సైబర్ మోసాలకు రక్షణగా సాషే ప్రొడక్ట్స్ తెస్తున్న బీమా సంస్థలు

వ్యాపార సంస్థల అవసరాలకు తగ్గట్టుగా చిన్న ప్లాన్లు ›8

దళితుడి జాగాలో సిద్ధరామయ్య ఇల్లు!

డిప్యూటీ సీఎంగా ఉన్నప్పుడే ఆక్రమించారు.. నా వద్ద ›12

ఆధారాలున్నాయి: కుమారస్వామి



పౌర హక్కుల నేతల అరెస్ట్

రఘునాథపాలెం ఎన్‌కౌంటర్ ప్రాంతానికి వెళ్తుండగా అదుపులోకి..

అశ్వాపురం పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధం

మీడియాను స్టేషన్‌లోకి అనుమతించని పోలీసులు.. ఉద్రిక్తత ›10

వెంటనే విడుదల చేయాలి: టీపీఎఫ్

ధర్నా చేసుకోండి.. అద్దాలు పగలగొట్టండి

ఇదీ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర తీరు

సమస్యలు చెప్పుకునేందుకు వెళ్లిన స్టాఫ్‌నర్సులపై రుసరుస

హైదరాబాద్, సెప్టెంబర్14 (నమస్తే తెలంగాణ): 'ధర్నాలు చేసుకోండి, అద్దాలు పగలగొట్టండి'.. ఇదీ సమస్యలు చెప్పుకునేందుకు తన వద్దకు వచ్చిన స్టాఫ్ నర్సులకు వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఇచ్చిన ఉచిత సలహా. మంత్రి నుంచి ఊహించని సమాధానం రావడంతో సదరు స్టాఫ్‌నర్సులు హతాశులయ్యారు. కన్నీళ్లతో వెనుదిరిగారు. టిమ్స్ వైద్యశాలల్లో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్‌పై పనిచేస్తున్న స్టాఫ్‌నర్సులు, ఉద్యోగులు తమ సమస్యలను విన్నవించుకునేందుకు మంత్రి దామోదర రాజనర్సింహను శనివారం కలిశారు. అన్ని వైద్యశాలల్లో పనిచేస్తున్న స్టాఫ్‌నర్సులకు పీఆర్సీని ›7వ పేజీలో